RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 255 పేజీలు : 8 వెల: రూ : 2 గురువారం ,1 - ఫిబ్రవరి 2024

## హైదరాబాద్ ట్రాఫిక్‌పై

# సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



వాస్తవ తెలంగాణ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ సిటీలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ, పోలీసు విభాగాలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణ, నియంత్రణపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం సూచించారు. అందులో నిపుణ-ులైన కన్సల్టెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలన్నారు. పెరిగిన వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో లేరని సమావేశంలో చర్చకు వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. మూడు నెలల్లోగా ఈ నియామకాలు జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కొత్తగా నియమించిన వారికి తగిన శిక్షణనివ్వాలని సూచించారు. ఈలోపు వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలని.. తక్షణమే వారి సేవలను వినియోగించుకోవాలని చెప్పా-రు.ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో(పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కంట్రోల్ విధులకు వినియోగించుకోవాలని అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమీషనరేట్ల పరిధిలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వాటికి సరిపడే సంఖ్యలో సిబ్బంది నియామకాలు చేపట్టాలని సీఎం చెప్పారు. సిటీలోని అన్ని ప్రధాన జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది తప్పకుండా అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడకూడదని అన్నారు. టూ వీలర్ ట్రాఫిక్ ఇంటర్సెప్టర్స్‌పై ఎస్ఐలు, కానిస్టేబుళ్లను పంపించి ట్రాఫిక్ జామ్ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రధాన రహదారులు, జంక్షన్ల విస్తరణపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వేలను ఎక్కడెక్కడ నిర్మించాలి. అక్కడున్న సాధ్యాసాధ్యాలను గుర్తించాలని సీఎం అన్నారు.

## ఫిబ్రవరి 16న రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు బంద్

### కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన ఆటో డ్రైవర్లు

హైదరాబాద్ : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వాహన సంఘాలు ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్‌కుపిలుపునిచ్చాయి. అందులో భాగంగానే తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బుధవారం రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు.రవాణా రంగ కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతామని వెల్లడించారు. ఈ బంద్‌కు బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఎఫ్‌యూటీయూ, ఐఎఫ్‌టీయూ తదితర సంఘాలు మద్ధతు తెలిపాయని టీఏటీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య తెలిపారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఆటో డ్రైవర్‌కు నెలకు రూ. 15 వేలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశం, ఎస్.నర్సింహారెడ్డి, పి.శ్రీకాంత్, వి. కిరణ్, ఎ.సత్తిరెడ్డి, సలీం, మీర్జారఫత్‌బేగ్, సతీష్, ప్రేంచందర్ రెడ్డి, తిరుమలేష్‌గౌడ్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ క్యాబినేట్ కీలక నిర్ణయాలు..

## 6,100 పోస్టులతో

# డీఎస్సీ నోటిఫికేషన్‌కు ఆమోదం




అమరావతి,వాస్తవ తెలంగాణ : ఆంధ్రప్రదేశ్ కేబినేట్ కీలక అంశాలకు ఆమోదం తెలిపింది. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీకి ఆమోదం తెలిపింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీకి గ్రీన్ సిగ్రల్ ఇచ్చింది. వీరికి రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి ఆమోద ముద్ర తెలిపింది.పాఠశాల విద్యాశాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. అన్ని విశ్వవిద్యాలయాల్లోని బోధనేతర సిబ్బంది ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీతో పాటు అటవీశాఖలో ఖాళీగా ఉన్న 689 పోస్టులు, ఏపీ పబ్లిక్ సర్వీసులు నియామక, నియంత్రణ చట్ట సవరణకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమచట్ట సవరణ, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం పొందిన సౌర పవన విద్యుత్ ప్రాజెక్టులకు పచ్చ జెండా ఊపింది. డిజిటల్ ఇన్‌ఫ్రాకంపెనీని రద్దు చేస్తూ మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు ఓకే చెప్పింది. అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఎమ్మెల్యేకు ఇళ్ల స్థలాల అంశాలపై చర్చించేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆ అంశం వాయిదా పడింది.

## మహిళలకు ఉచిత బస్సు రద్దుపై పిటిషన్



హైదరాబాద్, జనవరి31: తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల తీవ్ర ఇబ్బందులు అంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదలు ఆరు గ్యారెంటీలపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా మహాలక్ష్మీ పథకాన్ని తీసుకొచ్చి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. అయితే దీనిపై తీవ్ర అభ్యంతరాలు ఎదురయ్యాయి. నాగోలుకు చెందిన హరిందర్ అనే వ్యక్తి ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీ బస్సులలో తీవ్రరద్దీ పెరిగిందని పిటీషన్‌లో పేర్కొన్నారు హరిందర్. దీంతో ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించింది హైకోర్టు. కుటుంబంతో కలిసి వెళ్లినప్పుడు బస్సులో నిలబడే పరిస్థితికుడా లేదని తనకు ఎదురైన అనుభవాన్ని ఇందులో పేర్కొన్నారు.ఉచిత ప్రయాణం కోసం జారీ జారీ చేసిన జీఓ 47ను రద్దు చేయాలని హరిందర్ కోర్టును కోరారు. ఈ పిటీషన్‌లో ప్రజా ప్రయోజనమేమీ లేదని పేర్కొన్న హైకోర్టు విచారణను వాయిదా వేసింది. పిటీషనర్ ఇబ్బంది ఎదుర్కొని పిల్ దాఖలు చేశారన్న ధర్మాసనం.. ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రిట్ పిటీషన్‌గా మార్చాలని రిజిస్ట్రీకి ఆదేశించింది. దీంతో తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కొనసాగుతుందా లేదా అన్న ఆందోళన కొంతమంది మహిళల్లో మొదలైంది. దీనిపై కోర్టు స్పందించి ఏవైనా షరతులు విధిస్తుందా.. లేక యధావిధిగా సేవలు అందించవచ్చని చెబుతుందా..అన్న ఉత్కంఠ నెలకొంది.

# ఉప్పల్ లో డిగ్రీ కళాశాల పక్కా భవన నిర్మాణానికి నిధులు, స్థలం కేటాయించండి

**-సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్, జనవరి 31 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లో డిగ్రీ కళాశాల పక్కా భవన నిర్మాణానికి భగాయత్ హెచ్ఎండిఎ లే అవుట్ లో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. కళాశాల పక్కా భవన నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని కోరడం జరిగింది. ఉప్పల్ లోని డిగ్రీ కళాశాలకు సొంత భవనం నేటికీ లేదు. ప్రభుత్వ పాఠశాలలోనే అరకొర సౌకర్యాలతో తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగింది. సొంతభవనం లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించడం జరిగింది. డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులను సైతం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్, కెమిస్ట్రీ సైన్స్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఇదే కాకుండా ఉప్పల్ లో జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రజితపరమేశ్వర్ రెడ్డి చెప్పిన విషయాలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# సర్పంచుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలి



గుండాల జనవరి 30 (వాస్తవ తెలంగాణ ) : రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ. అయిదు సంవత్సరాల కాలంలో సర్పంచ్ లు చేసిన పనులకు బిల్లులు సమయానికి రాక చాలా ఇబ్బందులు ఎదుర్కున్నామన్నారు. ఎన్నికైన మొదటి రెండు సంవత్సరాలు కరోనాతో పనులు చేయలేక పోయామని,పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లాంటి పలు అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అవి తీసుకోవడానికి మమ్మల్నే ఇంకో అయిదు సంవత్సరాలు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి

**చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఝాన్సీ రెడ్డి**



కొడకండ్ల జనవరి 31 (వాస్తవ తెలంగాణ ):పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మండల స్థాయి ముఖ్య నాయకులతో రివ్యూ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ . జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు,నాయకులకు దిశా నిర్దేశం చేశారు. గద్దర్ లేని లోటు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని, తన ఆట పాటలతో తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యపరిచాడని, తెలంగాణ ఉద్యమ సమ-యంలో తన పాటలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గద్దర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ రివ్యూ మీటింగులో పలు అంశాలు చర్చించి నాయకులందరి సమిష్టి కృషితో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసామని, కొడకండ్ల మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ ఒక్కరు కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, లబ్ధిదారులందరకు ప్రజాపాలనలో దరఖాస్తు చేస్తున్న ప్రతి అర్హునికి ఆరు గ్యారెంటీలు అందేలా ప్రతి కార్యకర్త ఒక వాలెంటరిలా పనిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాలను అభివృద్ధి పదంలో ముందు ఉంచాలన్నారు. నిరుద్యోగాన్ని తరిమికొట్టడమే ప్రధాన లక్ష్యంగా, తమ సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ తమ మీద ఉన్న నమ్మకంతో గెలిపించాలని, వారి గెలుపును వామ్ము చేయకుండా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, మాజీ పిసిసి సభ్యులు నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, సోమనర్సయ్య రవీందర్ మురారి శెట్టి అంజయ్య అబ్దుల్లా వనమోహన్ సునీల్ రెడ్డి బిక్షపతి కలీం రమేష్ యాకేష్ శ్రీ వర్థ అన్ని గ్రామల అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా మూల వెంకటేశ్వర్లు గౌడ్



పాలకుర్తి,జనవరి 31(వాస్తవ తెలంగాణ):గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ ఉప్పల్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది .తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. పోలీటు బ్యూరోసభ్యులుగా రాష్ట్రప్రధానకార్యదర్శిగా మూల వెంకటేశ్వర్లుగౌడ్ నియమించారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌడ జాతి కోసం, గౌడ కార్మికుల కోసం అనునిత్యం తెలంగాణలో వివిధ జిల్లాలలో మండలాలలో గ్రామాలలో కార్మికుల కోసం కార్మికుల అభ్యున్నతి కోసం నిరంతరం వారి శ్రేయస్సు కోసం పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గౌడ్ ను పోలీటు బ్యూరో సభ్యులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా మూల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ 33 జిల్లాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గౌడ జనుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) 75వ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు . సత్యం అహింసనే ఆయుధాలుగా మలుచుకొని యావత్ భారత వానికి స్వేచ్ఛ స్వతంత్రాలను సంపాదించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ హైదరాబాద్ బిసి విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శిగా జి. రాఘవేందర్ నియామకం



రామంతపూర్, జనవరి 31 ( వాస్తవ తెలంగాణ ):బీసీ విద్యార్థి సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా రామంతపూర్ కు చెందిన జి. రాఘవేందర్ (జి. రఘు) ను నియమిస్తూ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, విద్యార్థి సంఘం రాష్ట అచ్చక్షులు వేముల రామకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశా-రు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ సంక్షేమ సంఘాలకు హస్టళ్ళకు స్వంత భవనాలను కట్టించాలని, పెరిగిన మెనుకు ధరలకు లనుగుణంగా మెస్ చార్జిలను పెంచాలని, మరో 119 గురుకుల హస్టళ్ళను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ హాస్టల్లో సమస్యలపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బీసీ విద్యార్థి సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్,, రాకేష్ దత్త, సునిల్, మనిదీప్, వంశీ, జె. బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**దేవరుప్పుల తహసీల్దార్ హుస్సేన్**



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని 2020 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకు జూనియర్ సహాయకులు అధికారి శ్రీధర్ అందుబాటులో ఉంటారని పూర్తి వివరాలకు 8096920517 గల సెల్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నవీన్ కుమార్ ఆర్ఐ లు రాజు ఆంధ్రయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన తవిడ బోయిన గిరిబాబు



ఉప్పల్, జనవరి 31 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ పోలీసు స్టేషన్ సి ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎలక్షన్ రెడ్డి ని బుధవారం రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు బిక్షపతి చారి, మహబూబ్ అలీ, బెజ్జం యాదగిరి, మెంగ రవి, టి ప్రవీణ్, పబ్బు గణేష్ తదితరులు పాల్గొని సీఐ ఎలక్షన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# విఎస్ టి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**-వి ఎస్ టి కాలనీ మురుగునీటి సమస్య పరిష్కారానికి 10 లక్షల రూపాయలు మంజూరు**

నాచారం జనవరి 31 ( వాస్తవ తెలంగాణ ):వి ఎస్ టి కాలనీలోని సత్యా మెస్ వీధి లో భూగర్భ డ్రైనేజీ చాలా కాలం క్రితం వేసిన చిన్న పైపులైను పెరిగిన జనాభా వల్ల ఈ వీధిలో ఎప్పుడూ డ్రైనేజీ రోడ్లపై పొంగిపొర్లుతున్నది. ఈ సమస్య పరిష్కరించడానికి 10 లక్షల రూ-పాయల వ్యయంతో పాత పైప్ లైన్ స్థానంలో కొత్త ఒక అడుగు పైప్ లైన్ ఏర్పాటు పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ సందీప్, నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జీఎస్టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలను విద్యార్థులు తెలుసుకోవాలి

**-మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసిపి ఎస్. శ్రీనివాస్ రావు**





ఉప్పల్, జనవరి 31 ( వాస్తవ తెలంగాణ ):జాతీయ రహదారి భద్రతా మాసాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమావళి నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజ్ గిరి డివిజన్ ట్రాఫిక్ ఏసిపి ఎస్. శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు నియమావళి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రత పాటించడం వల్ల కలిగే లాభాలు నష్టాలను వివరించారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ ఓ) ఎన్. అశోక్, ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు, కాలేజీ ప్రిన్సిపల్ జి సునీత సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్, మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లాలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలు %ఢ% నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 31 ( తెలుగు తేజం):ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు గా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలను సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు.

## అంజమ్మకు చెక్కు అందజేసిన ఎస్పి ఎం రవి,పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల( వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య 2019 సంవత్సరంలో అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయాడు మండలకేంద్రంలోని తపాలా కార్యాలయంలో అతని ఈజీఎస్ డబ్బులు 10వేల రూపాయలు ఉన్న సంగతి తెలుసుకున్న అంజయ్య భార్య అంజమ్మ గత ప్రభుత్వ అధికారులకు,పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళు పట్టించుకోలేదని అంజమ్మ తెలిపింది కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తన సమస్యను పరిష్కరిస్తుందోనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కు తన సమస్యను విన్నవించి కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మండల అధికారులు ఎపిఓ,ఎంపీడీవో, ఎస్పిఎం లకు అంజమ్మ విషయాన్ని తెలుపగా అధికారులు స్పందించి ఆమెకు డబ్బులు వచ్చేటట్లు చేశారు అందులో భాగంగానే నేడు తపాలా కార్యాలయ సిబ్బంది అంజమ్మకు 10వేల



రూపాయల చెక్కు వచ్చిందని తెలుపగా తపాలా కార్యాలయానికి చేరుకున్న అంజమ్మకు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తో కలిసి చెక్కును అంజమ్మకు అందజేసిన ఎస్పిఎం రవి ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ లాల్, మాసంపల్లి మహేందర్, రుద్రోజు చారి,పత్తేపురపు శేఖర్,చింత నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గ బి ఎస్ పి అధ్యక్షుడి గా గడ్డం శ్రీకాంత్



గుండాల ( వాస్తవ తెలంగాణ) బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు గా గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన గడ్డం శ్రీకాంత్ నియామకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాపైన నమ్మకం తో నాకు ఇచ్చిన అవకాశాన్ని మొమ్ము చేయకుండా పార్టీ నీ ఏనుగు గుర్తును ముందుకు తీసుకురావడానికి హార్నిశలు కృషి చేసా-



_ను. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ,జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల పాండు ,మహిళా కన్వీనర్ కొమ్ము సరిత ,సంతోష, ఆలేరు ఇన్చార్జులు లింగస్వామి, శ్రీశైలం, జిల్లా నాయకులు ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ను సన్మానించిన రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు గోపులారం సర్పంచ్ పాడవు శ్రీనివాస్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :గణతంత్ర దినోత్సవం రోజున శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ కు జిల్లా ఉత్తమ అవార్డు రావడం జరిగింది మంగళవారం రోజు జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు శంకర్పల్లి మండల గోపులారం గ్రామ సర్పంచ్ పాడవు శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి గీత రెడ్డి, అధికారి రవీందర్, ఉన్నారు.



## సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ తెలుగు దినపత్రిక కేలండర్ను ఆవిష్కరించిన సీఐ




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వాసవి తెలంగాణ దినపత్రిక క్యాలండర్ను సంగారెడ్డి టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి. చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంగారెడ్డి జిల్లాలో చాలా పత్రికలు ఉన్న ఉన్నది ఉన్నట్టుగా రాసే పత్రిక వాస్తవ తెలంగాణ న్యూస్ పేపర్ అని సిఐ చంద్రశేఖర్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పత్రికలు మీడియాలు ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉండాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి టౌన్ ఎస్సై మరియు, జమదార్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గంలో ఏడుగురికి చోటు

సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గంలో ఏడుగురికి చోటు కల్పిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పొలిమామిడి రాజు, మల్లికార్జున్ పాటిల్ ప్రతాప్ రెడ్డి కార్యదర్శిగా అరుణ, కార్యాలయ కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధికారిగా చంద్రశేఖర్ గుప్తా, అధికారిక ప్రతినిధిగా డాక్టర్ రాజు గౌడ్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీకి ఆదర్శంగా నిలబడే వ్యక్తులని చోటు కల్పిస్తున్నట్టు గోదావరి అంజిరెడ్డి తెలిపారు అలాగే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కష్టంగా పనిచేసే అన్ని ఎంపీలను గెలుచుకోవాలని ఆమె స్పష్టం చేశారు.



## ట్రాఫిక్ నిబంధన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు అన్నారు. బుధవారం ట్రాఫిక్ భద్రత వారోత్సవాలు సందర్భంగా శంకర్పల్లిలో నీ మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధన పాటించాలని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు, ప్రతి ఒక్కరూ తమ వాహనానికి ఇన్సూరె-న్స్ టాక్స్ డాక్యుమెంట్స్ తో పాటు లైసెన్స్ ఉంటేనే వాహనాన్ని బయటకు తీయాలని లేకుంటే ప్రమాదాలు జరిగినప్పుడు వారికి ఇన్సూరెన్స్ వర్తించదని అన్నారు, మరి ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు ఇచ్చిన వారితో పాటు తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు, ఈ రోడ్డు ప్రమాదాల ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని




వాటిని నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యా-త్రకు సంబంధించిన వాహనాల స్టిక్కర్ను శేరి సతీష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్రను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కూకట్ పల్లి లో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, సతీశ్, రావుఫ్, రాజ్ కుమార్, కిట్టు ,తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలను అడిగి తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు.బుదవారం మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తో కలిసి పాదయాత్రగా బయలు దేరి వార్డులలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో ఉంచుతామని తెలిపారు.కాలనీలలో ఉన్న ఇబ్బందులను 2 రోజులలో పూర్తి చేస్తామని అన్నారు.ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బాల్ రెడ్డి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి,ఆంజనేయులు గౌడ్, నాగేష్,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## సంగారెడ్డి రూరల్ సిఐ గా అశోక్ కుమార్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి రూరల్ సిఐ గా అశోక్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఆయన మాట్లాడుతూ. మండలంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని చెప్పారు గతంలో మాదిరిగానే తనకు కూడా పూర్తిగా సహకారం అందరూ అందించాలని కోరారు. ఇలాంటి సమస్యలను నైనా నిర్భయంగా సిఎస్సి కు వచ్చి ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసులంటే ప్రజలు భయపడవద్దని ఫ్రెండ్లీ పోలీసు లాగా మేము పనిచేస్తున్నామని ఆయన వివరించారు.




## గోదావరిఖనిలో ఆటో బతుకులు ట్రైలర్ రిలీజ్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఈరోజు స్థానిక మార్కండేయ కాలనీ రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్లో గోదావరిఖనిలో ఆటో బతుకులు ట్రైలర్ రిలీజ్ ముఖ్య అతిథులుగా హాజరైన దయానంద గాంధీ యూట్యూబ్ ట్రైలర్ను రిలీజ్ చేయగా, పోస్టరు దామర శంకర్ రిలీజ్ చేశారు. అంద సదానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హీరోగా నటించిన మంద రవికుమార్ దర్శకత్వం వహించిన నగునూరి విజయ్ కరీంనగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి హుస్సేన్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలను అద్దంలో చూపెట్టే 100 ఎపిసోడ్ల కార్యక్రమాన్ని తీయడం సంతోషకరమని, ఆటో బ్రతుకుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమాన్ని అందరూ కొనియాడారు. ఇంజ%శీ% సాంబశివరావు, దార మధు, దామెర రాజేష్, కనుకుంట్ల



రమేష్,వి6 శంకర్, హెచ్ఎంఎస్ ఉపేందర్, బోయ రాజు, మాతంగి లక్ష్మణ్, గద్దల శశి భూషణ్, కన్నం లక్ష్మణ్, గద్దల పద్మ, మంద సరిత, రామగిరి తిరుపతమ్మ, పుల్లూరు సదయ్య, బొల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలా పనులను ప్రారంభించండి అధికారుల ను ఆదేశించిన ఎమ్మెల్యే



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గం రంగదాముని చెరువు నుండి ప్రవహించే నాలా ను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షపు నీరు, డ్రైనేజీ నీరు స్వాన్ లేక్ మీదుగా కూకట్ పల్లి నాలాలో కలిసే మార్గంలో నాలా సరిగా లేకపోవడం వలన భారీ వర్షాలు కురిసిన సమయంలో గత రెండు సంవత్సరాలుగా స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని వర్షం నీరు చేరి దాదాపు 200 కార్ల వరకు మునిగిపోయాయి అని నాల నుండి వచ్చే వర్షపు నీరు వలన కూకట్ పల్లి డిపో వద్ద నీరు నిలిచిపోవడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగే విషయం గత రెండు సంవత్సరాలుగా జరుగుతుందని . రంగదాముని చెరువు నుండి కూకట్ పల్లి డిపో వరకు ఇరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో , జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని మార్కింగ్ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో నాలా పనులను పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి, టౌన్ ప్లానింగ్ సిపి ఉమాదేవి, ఏసిపి మల్లీశ్వర్, ఇరిగేషన్ ఈఈ నారాయణ ,మాజీ కార్పొరేటర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రేపటినుండి అనగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 29వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నెలరోజులపాటు. 30, 30(ఏ) పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లాలో ప్రజలు ప్రజాప్రతినిధులు ధర్నాలు రాస్తారోకోలు నిరాశన ర్యాలీలు పబ్లిక్ మీటింగులు సభలు సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి అయినది ఇలాంటి మీటింగ్ సభలు సమావేశాలు జరిపిన వారిపై కఠిన చర్య తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## జోరుగా సాగుతున్న వరి నాట్లు

: వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీ

వాస్తవ తెలంగాణ పుల్కల్ :పుల్కల్ మండలం లోని ఇసోజిపేట లోరబీ సీజన్ లో ఇక్కడి రైతులు పెద్ద మొత్తంలో వరి సాగు చేస్తారు .ఎందుకంటే రైతులకు మంజీరా నది సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా వ్యవసాయానికి నీరు వదలడంతో రైతులు అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి వరి నాట్లను ముమ్మరం చేశారు .దీంతో ఏ గ్రామంలో చూసినా వరి నాట్లు వేయడంలో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. మండలంలో ఎక్కడ చూసినా ఏ గ్రామంలో చూసినా వరి నాట్లే ఎక్కువగా కనిపిస్తాయి ఎందుకంటే ఇక్కడి ప్రాంతం వరి నాట్లకు అనుకూలం జిల్లాలో ఎక్కడ లేని విధంగా పుల్కల్ ఉమ్మడి మండలంలో అధిక శాతం రైతులు



వారిపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దీనికి తోడు గ్రామాల్లో కూలీలు దొరకక ఇతర ప్రాంతాలైన బీహార్ చత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుండి కూలీలు రావడంతో వరి నాట్లు వేయడం సులభంగా అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసా-రైనా పచ్చని పంటలతో ప్రతి రైతు అధిక లాభాలు పొందాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## సమ్మె జయప్రదం చేయండి

**-వల్ పోస్టర్లు విడుదల చేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //దేశ వ్యాప్తంగా ఈ నెల16 నాడు సమ్మె, బంద్ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు.బుదవారం సీఐటీయూ కార్యాలయం వద్ద కరపత్రలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ దేశని లూటీ చేస్తుందని ఆయన అన్నారు. అనేక కార్మిక సంఘాలు పోరాట ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలు తొలగిస్తూ లేబర్ కొర్డులు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని గుర్తుచేశారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టల కోసం రైతులు ప్రాణాలు అర్పిస్తే అప్పుడు రైతు పోరాటానికి తలొగ్గి కేంద్రం రైతు వ్యతిరేక



చట్టాలు రద్దు చేశారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధని, అంబానీల కోసమే పనిచేశారు తప్ప దేశ ప్రజల కోసం ఎ ఒకరోజు పని చేయలేరని మండిపడ్డారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 16 నాడు గ్రామీణ బంద్, దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్, సమ్మె లో రైతులు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాస్, నర్సింలు, చంద్రయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :తెలంగాణలో కుట్రపూరితంగా టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటున్నారని సంగారెడ్డి టీజేఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారాన్ని అడ్డుకోవడానికి నిరసిస్తూ సంగారెడ్డి అమరవీరుల స్థూపం వద్ద టీజేఎస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దానం చేశా-రు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉన్నారు.



# తిరుమల పాదయాత్ర చేస్తున్న భక్తులను సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీకి చెందిన పలువురు భక్తులు తిరుమల తిరుపతికి పాదయాత్రగా వెళ్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్ సమీపంలో మార్గ మధ్యమున బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వారిని ఆత్మీయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. లోక కళ్యాణం కోసం తలపెట్టిన మహా పాదయాత్ర జయప్రదంగా జరగాలని ఆకాంక్షించారు. దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో అందరూ, సుఖ:సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. అనంతరం వారికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి , మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ 50వేల విరాళం

**భక్తిభావాన్ని చాటుకున్న ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్.**



ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలం లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల అభయాంజనేయ స్వామి దేవాలయం కోసం రూ.50వేలు విరాళంగా అందించారు. ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన గుడుల నిర్మాణానికీ తన వంతుగా ముందుకుకొచ్చి సాయం అందించడాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో మధు,మల్లేష్, ఆంజనేయులు, శివకుమార్ ఆలయ నిర్వాహకులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గౌడ కుల దేవత రేణుక దేవి ఎల్లమ్మ ప్రహరీ గోడ నిర్మాణం భూమి పూజ



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: తొమ్మిదవ డివిజన్ జనగామ గ్రామంలో గౌడ కుల దేవత అయినటువంటి శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ తల్లి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఏసీడీపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరై భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది వారికి గౌడ కుల బాంధవులందరూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేగోళపు రమాదేవి-శ్రీనివాస్ గౌడ్ (గంగ శ్రీను) దాతు శ్రీను కవితా సరోజిని మరియు గౌడ సంఘ సభ్యులు మరియు కుల బాంధవులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఐదేళ్లలో గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాం

**- సర్పంచి గీతా భాగ్య రెడ్డి**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :అభివృద్ధికి సహకరించిన వారికి ప్రత్యేక



ధన్యవాదాలు సర్పంచ్,వార్డు సభ్యులను సత్కరించిన ఎంపీపీ రజిత రాజమల్లా రెడ్డి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అన్ని విధాలుగా మాజీ మంత్రి,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి కృషి చేశారని డబిల్ పూర్ గ్రామ సర్పంచి వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి అన్నారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పాలన పదవి కాలం ముగిసినందున మండల ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి గ్రామ సర్పంచి గీతా భాగ్యరెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచి గీతా భాగ్యరెడ్డి గ్రామ వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేసి.. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకొని అన్ని విధాల సహకరించినందుకు సర్పంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి గీతా భాగ్యరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామంలో సుమారు 8కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.డబిల్ పూర్ గ్రామానికి పలుమార్లు పల్లె ప్రగతి అవార్డులు దక్కడమే కాకుండా బయోడైవర్సిటీ అవార్డు కూడా దక్కడం గర్వించదగిన విషయమని ఈ సందర్భంగా చెప్పారు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిల సహకారంతోనే గ్రామంలో ఇంతటి అభివృద్ధి



సాధ్యపడిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి,సర్పంచి గీతా భాగ్యరెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ. ఎంపిటీసీ హేమలత. వార్డు సభ్యులు, నాయకులు రాజ మల్లారెడ్డి . మాజీ ఉపసర్పంచ్ అశోక్ , తలారి అశోక్ . మేడ్చల్ జిల్లా కో ఆప్షన్ గౌస్, భాగ్యరెడ్డి, ఉప్పరి శ్రీనివాస్ . శ్రీరామ్ రెడ్డి. పెరిక మల్లేష్, ప్రవీణ్ కుమార్, నందు. నరేష్. ఉస్మాన్ , తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో కుక్కల బెడద నివారించాలని వినతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి బైపాస్ రోడ్డు లోని మరియు శాంతినగర్ రోడ్లలో అలాగే సాయి నగర్ రోడ్లలో అలాగే వీరభద్ర నగర్ ప్రతి మున్సిపల్ ఏరియాలో కుక్కల తో స్కూల్ పోయే చిన్న విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే మధ్యాహ్నం తిరిగే వారి వెంబడి పడుతూ భ్రయబంతులకు గురిచేస్తున్నాయి. టు వీలర్ వెహికల్ మీద వెళ్లిన కుక్కలు వెంబడి పడుతున్నాయి వివిధ కాలనీవాసులు అందరు కలిసి సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలో కుక్కల బెడద నివారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అఖిల్ రఘు వరుణ్ కుమార్, మురళీధర్ నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వీర శైవ లింగాయత్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసం లో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వీరశైవ లింగాయత్ సమాజం 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాజం సభ్యులు నూతన డైరీని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అల్లి భద్రన్న అధ్యక్షులు, బి నర్సింలు ఉపాధ్యక్షులు, డాక్టర్ సుఖశాంత్ ప్రధాన కార్యదర్శి, ఎన్. శివ శేఖర్ కోశాధికారి, ఎం. మాణిక్యం సహాయ కోశాధికారి, ఏ .దిలీప్ సంయుక్త కార్యదర్శి, ముద్ద మల్లికార్జున్, ఎస్. బసవరాజ్, జి. నాగశెట్టి, బసన్న గౌడ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు ప్రజలు సహకరించాలి కార్పొరేటర్



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మునిసిపల్ హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లో చేపట్టనున్న సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులను ట్రాఫిక్ మళ్లింపు విధివిధానాలపై కె పి హెచ్ బి ట్రాఫిక్ సిఐ వెంకట్ జిహెచ్ఎంసి అధికారులతో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదిత్య నగర్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టే సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు ప్రజలు సహకరించి పోలీసుల సూచనలు పాటించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. జెఎన్ టియు ప్రధాన రహదారి నుండి అడ్డగుట్ట, హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్ మీదుగా ప్రగతి నగర్ కు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయని డివైడర్ నిర్మాణ పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, దేవి నాయకులు పోతుల రాజేందర్ కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఈరోజు ఎన్టిపిసి క్రషర్ నగర్ లో ఎమ్మెస్ వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాటర్ సౌకర్యాన్ని కల్పిస్తున్న ఎమ్మెస్ ప్లాంట్ యజమానులకు మరియు ప్లాంట్ వర్కర్స్ కు శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా కార్పొరేటర్ మహంకాళి స్వామి ,మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజులు, 21వ డివిజన్ కార్పొరేటర్ సలీం , మాజీ కార్పొరేటర్ రాజి రెడ్డి ఎన్ టి పి సి నాయకులు భరత్ అదేవిధంగా ఎన్టిపిసి యూత్ కాంగ్రెస్ నాయకులు ముచ్చకుర్తి రమేష్, సలీం,అబ్బాస్ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

**- ఎంపీ ఆదాల.**

**జగనన్న 3వేలు పింఛన్ అవ్వ తాతలకు ఆధారం.**

**మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించిన సీఎం జగనన్న**

నెల్లూరు(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పథకం ద్వారా రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సీఎం జగనన్న ఇస్తున్న 3000 రూపాయల పింఛన్ అవ్వ తాతలకు ఆధారంగా మారిందని, వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులకు భారం పడకుండా వారివారి ఆసుపత్రి ఖర్చులకు, ఇతర ఖర్చులకు జగనన్న ఇచ్చే ₹3,000 పింఛన్ చాలా ఉపయోగకరంగా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.సీయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వరుసగా నాలుగో విడత ఆసరాను విడుదల చేసిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాలకు సంబంధించిన పొదుపు సంఘాల మహిళలకు నాలుగో విడత ఆసరా సంబరాల కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం సందడి వాతావరణంలో నిర్వహించారు. ఆసరా 4వ విడత సంబరాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా తరలివచ్చిన పొదుపు మహిళలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల సోదరీ సోదరీమణులకు ఇచ్చిన మాట ప్రకారం ఎంత కష్టమైనా వారి ఆర్థిక తోడ్పాటుకు పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. కేవలం రోడ్లు వేస్తేనే అభివృద్ధి కాదు నాణ్యవంతమైన విద్య, వైద్యం తోపాటు ప్రతి ఇంటిలో ఆర్థిక తోడ్పాటు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదిశగానే సీయం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వాటి ఫలాలను కూడా మహిళల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మహిళలందరూ మంచి మనసుతో ఆలోచించి సీయం వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. 4వ విడత ఆసరా సంబరాల్లో పాల్గొనేందుకు తరలివచ్చిన అశేష మహిళ సోదరీ సోదరీమణులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని



ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. 4వ విడత ఆసరా సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు థాంక్యూ సీఎం సార్ అనే ప్లకార్డులను చేతబట్టి వారి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. థాంక్యూ సీఎం సార్ థాంక్యూ సీఎం సార్ థాంక్యూ సీఎం సార్ అనే నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల పొదుపు సంఘాలకు సంబంధించి 4వ విడత ఆసరా చెక్ ను పొదుపు సంఘాల సభ్యులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వరుసగా 4వ విడత పొదుపు సంఘాలకు ఆసరా కార్యక్రమాన్ని అందించిన సీయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎంపీ ఆదాల సమక్షంలో పొదుపు సంఘాల మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నటి కోటేశ్వర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు మహిళ గౌరీ, రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,ఎంపీపీ విజయ్ కుమార్, సర్పంచులు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్బారెడ్డి, కార్పొరేటర్ లో ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, టి అశోక్ కుమార్, పీ రామ్మోహన్, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు సుధాకర్ రెడ్డి, పీ పద్మజ యాదవ్,వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, నెల్లూరు నగర దివ్యాంగుల అధ్యక్షులు రింగ్ రియాజ్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో వైయస్సార్ ఆసరా

## నాలుగో విడత నిధుల పంపిణీ కార్యక్రమం




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : కేంద్రమైన ఉదయగిరి లోని వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు వైఎస్సార్ ఆసరా మూడు కోట్ల 89 లక్షలు చెక్కులను అక్క చెల్లెమ్మలకు అందజేశారు అలాగే వైయస్సార్ ఆసరా చెక్కును కూడాపంపిణీ చేశారు అలాగే శ్రీనిధి కోటి 89 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు అలాగే 566 గ్రూపులకు 500 మంది మహిళలకు ఇవి అందనున్నాయి పొదుపు మహిళలు సంబరాలు జరుపుకున్నారు కేక్ కట్ చేశారు అలాగే జగనన్న ఫోటో కి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి వినయ్ రెడ్డి జిల్లా కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ కిల్జీ సలీం వక్ఫర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని మండల స్థాయి అధికారులు వెలుగు సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయం ద్వారా పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని 12 సచివాలయాల్లో పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఈవోపీఆర్డి ఎన్ మల్లికార్జున తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 900 పైగా ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ను చేపట్టాల్సి ఉందన్నారు

# జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వండి ముప్పాళ్ళ శ్రీరామ రాజు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఉదయగిరి నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పాళ్ళ శ్రీ రామరాజు తెలిపారు. బుధవారం నాడు మండల కేంద్రమైన ఉదయగిరి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన ,వారసత్వ రాజకీయాల కు స్వస్తి పలికేందుకు గాను, అవినీతి రహిత పారదర్శక పాలన అందించేందుకుగాను రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారని తెలిపారు. ప్రజలు ఓటుకు నోటు తీసుకునే రోజులు పోయి, ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి, మెరుగైన భారతావని నెలకొల్పే నాయకుల కోసం, తమ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో విస్తృతంగా పర్యటించి, మండల స్థాయిలో జై భారత్ నేషనల్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఆశయాలను, ఆలోచనలను, ప్రజల్లోకి తీసుకొని పోతారని తెలిపారు. రాజకీయ పార్టీల ఉచిత హామీలకు స్వస్తి పలికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని కరపత్రాలు ద్వారా ప్రతి ఒక్కరికి చేర్చేలా చేస్తానని తెలిపారు. ప్రత్యేక హెూదా కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. తాను డిఎస్పి స్థాయిలో రిటైడ్ అయ్యి రాజకీయాల్లోకి వచ్చానని స్వార్ధంగా ప్రజల సేవ చేస్తారని తెలిపారు.తన సొంత మండలం సీతారామపురం మండలం



జయపురం గ్రామమని తన తల్లి పుట్టిన గడ్డ సీతారాంపురం మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు ఒక అవకాశం ఇస్తే ఉదయగిరి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవలో ఉంటానని తెలిపారు. తనకు వచ్చే పెన్షన్ నిధులతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నికలు ముగిసే వరకు ఒక శ్రామికుని వలె కాకి దుస్తుల్లో ప్రజల మధ్య ఉంటారని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో పలు దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల జై భారత్ నేషనన్ పార్టీ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ రామరాజు, కొండమూరి శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుపాడు విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



చేజర్ల జనవరి 31 (ఇదినిజం ప్రతినిధి)మండలంలోని బిల్లుపాడు గ్రామంలో బుధవారం విజయీభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలందరితో మాట్లాడారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామని అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ 16 లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ.3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందచేశారని వివరించారు.గ్రామంలో 8 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలతో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయకమిటి సభ్యుల సహకారంతో బిల్లుపాడు గ్రామంలో 97 మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కార మయ్యాయని అన్నారు.ఇందులో సర్వీస్ ఇనాం కింద 30 ఎకరాలు సాదాబైనామా కింద 5 ఎకరాలు అసైన్ మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్ డిఆర్ నిధుల ద్వారా రూ.30 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు గ్రామంలో మేం చేసిందే చెప్పామని రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సీసీ రోడ్లు ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నామని అన్నారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిలో 18 సమస్యలు పరిష్కరించామని అన్నారు.

# కడపలో జరుగు ఎంఆర్పీఎస్ మహాసభను జయప్రదం చేయాలని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి అంబేద్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ఉదయగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజుపిలుపు మేరకు మాదిగల రాజకీయ సమన్యాయం సభ ఫిబ్రవరి 8 వతేదీన కడప నగరంలో బారి సభ నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు యేసు పోగు బాబు మాదిగఉదయగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయగిరి అంబేద్కర్ భవనం వద్ద తెలియజేసారు.ఆయన మాట్లాడుతూ ..ఈ రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో 29 అసెంబ్లీ స్థానాలకు గాను 14 స్థానాలను మాదిగ సామాజకవర్గాలవారికి కల్పించి సమన్యాయం చేయాలని అన్ని పార్టీలను డిమాండ్ చేస్తున్నాము .అలాగే మాదిగ ఉపకులా ల అభ్యునతి కోసం ఎస్సీ వర్గీకరణ సాధనకు కట్టుబడి ఉండాలని కోరుతున్నాము .మాదిగలు రాజకీయంగా చట్ట సభలలో వెనుక పడి వున్నారని గుర్తు చేస్తూ ..ఆ దిశగా రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలను చైతన్య పరిచి మాదిగలకుసముచిత స్థానం కల్పించే పార్టీలకే మాధిగలంతా అండగా ఉంటారని, తెలియజేస్తున్నాము .8 వ తేదీన జరిగే సభకు నెల్లూరు జిల్లా నుండి అత్యధికంగా మాదిగలు పాల్గొని సభను విజయవంతంచేయాలని పిలుపుని ఇస్తున్నాము .ముందుగా సభ కార్యక్రమ పత్రికలను జిల్లా కమిటీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షుడు యేసపోగు బాబు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ ఉదయగిరి నియోజకవర్గం అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ ఏపీ ఎమ్మార్పీ నాయకులు తాత పూడి.రాజశేఖర్. లక్కినేని రోజాప్రకాష్.. జిల్లా యువసేన అధ్యక్షులు. మామూడూరు. మల్లికార్జున.. మండల అధ్యక్షులు. నాగేళ్ల మనీష్.. నల్లిపోగు సోమ-య్య గడ్డం . వెంకటయ్య కొమ్మూరి కిషోర్. జి కన్నయ్య ఈ బాబు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే మేకపాటి

**రూ.3.50కోట్లతో సంక్షేమాభివృద్ధికి నిధులు**
**రూ.46 లక్షలతో అభివృద్ధి పనులు**
**ఖిల్లుపాడు విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి**



ఆత్మకురు(ఇదినిజం ప్రతినిధి):రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్దం చేసుకున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన మేరకు ప్రతి గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలన్నింటిని కల్పిస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.బుధవారం చేజర్ల మండలం ఖిల్లుపాడు గ్రామంలో విజం-యాభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలందరితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ.16లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా, ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ.3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందచేశారని వివరించారు. గ్రామంలో 8 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్క-రణలతో, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయకమిటి సభ్యుల సహకారంతో ఖిల్లుపాడు గ్రామంలో 97 మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కారమ-య్యాయని అన్నారు. ఇందులో సర్వీస్ ఇనాం కింద30 ఎకారాలు, సాదాబైనామా కింద 5 ఎకరాలు, అసైన్ మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు, 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కా-రమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్ డిఆర్ నిధుల ద్వారా రూ.30లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో మేం చేసిందే చెప్పామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సీసీ రోడ్లు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నామని అన్నారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిలో 18 సమస్యలు పరిష్కరించామని అన్నారు. వాలంటీర్ల సహకారంతో ప్రజలు ఎవరైనా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలి.




నెల్లూరు జనవరి 31 :(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు వైద్యాన్ని మరింత చెరువు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైయస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ, కార్డుల పంపిణీ, సచివాలయాల్లో రెవెన్యూ వసూళ్లు, కుల గణన, జగనన్నకు చెబుదాం జగనన్నకు చెబుదాం తదితర విషయాలపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో లతో బుధవారం తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని, క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సురక్ష 1.0 లో గుర్తించిన రిఫరల్ కేసులు, కంటి వెలుగు కు సంబంధించి క్యాటరాక్ట్ ఆపరేషన్లు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి త్వరగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై ఎం పి డి ఒ లు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కేవైసీ త్వరగా పూర్తిచేసి కార్డుల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కులగణన వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. గత వారం 23 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, ఇందులో సక్రమంగా ఎండార్స్మెంట్ ఇవ్వనందువల్ల సాంకేతిక కారణాలతో 6 అర్జీలు రీఓపెన్ అయినట్లు కలెక్టర్ చెపా-ఏరు. అన్ని శాఖల హెచ్ ఓ డి లు, నోడల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు జగనన్నకు చెబుదాం అర్జీలను ప్రతిరోజు పరిశీలించి సరైన పద్ధతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఈనెల ఒకటి నుంచి అన్ని రేషన్ దుకాణాలకు బియ్యాన్ని సకాలంలో తరలించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం సరుకులు, వైయస్సార్ సంపూర్ణ పోషణ స్టాక్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎత్తు, బరువును నమోదు చేసే ప్రక్రియను మొదలుపెట్టాలని, అంగన్వాడీలో చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో బి చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, హౌసింగ్ పీడీ నాగరాజు, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, నుడా విసి బాపిరెడ్డి, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరావు, మహేశ్వరుడు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నర్సారావు పేట ఎంపీ గా అనిలకుమార్ యాదవ్



నెల్లూరు.(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ) :జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ మంత్రి ప్రస్తుత నెల్లూరు నగర శాసన సభ్యులు డా"పి.అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఆ పార్లమెంట్ నియోజక బాధ్యతలను పార్టీ అధిష్టాన వర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుంటూ బుధవారం ప్రకటన విడుదల చేసింది .అక్కడఉన్న ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కృష్ణదేవరాయులను పార్టీ అధిష్టాన వర్గం బాధ్యతల నుంచి తప్పించడంతో అనిల్ కుమార్ యాదవ్ ను ను ఆ స్థానంలో బాధ్యతలను అప్పగిస్తూ కీలకమైన నిర్ణయం తీసుకున్నది

# అందరికి ఆదర్శం "ఆర్డీఓ"







ఆర్డీఓ తక్షణ స్పందనపై అంగన్వాడీ పిల్లల హర్షాతిరేకాలు.

మర్రిపాడు(ప్రభాకర్ మేకల//ఇదినిజం బ్యూరో ఇంచార్జ్) :ఆత్మకురు రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత తక్షణ స్పందనపై మండలంలో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి మర్రిపాడు మండలంలోని పెగళ్లపాడు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలోకి ఇళ్లలోని మురుగు నీరు చేరుతూ అపరిశుభ్రత నెలకొంది .పిల్లలు కేంద్రానికి వెళ్లి చదువుకునేందుకు కూడా వీలులేనిపరిస్థితిలు నెలకొన్నాయి దీనిపై వాస్తవ తెలంగాణ పత్రిక సమగ్ర కథనాన్ని ప్రచురించింది ఆ వార్తకథనాన్ని సామాజిక మాధ్యమలలో చూచిన రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత తక్షణం స్పందించారు ఉదయానికల్లా మండల స్థాయి అధికారులని అప్రమత్తం చేసి ఆ కేంద్రంలోకి మురుగు నీరు రాకుండా జేసిబి యంత్రాల ద్వారా ట్రాక్టర్ సాయంతో మట్టిని తోలించి అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగింపజేశారు. దీనితో పిల్లలు చదువుకొనేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం పరిసరాల పరిశుభ్రత నెలకొంది.రెవిన్యూ డివిజనల్ అధికారి స్థాయిలో నిత్యం ఎన్నో పని వొత్తిడిలు ఉంటాయి ఓప్రక్క ఉన్నత ఆదికారులతో సమీక్షలు మరోవైపు డివిజన్ పరిధిలోని వివిధ ప్రజా సమస్యలు పరిష్కరం పై దృష్టి సరించాల్సి ఉంటుంది అటువంటి పరిస్థితిలో కూడా ఎక్కడో మర్రిపాడు మెట్ట ప్రాంతమైన మారుమూల ఓ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఇలా అపరిశుభ్రత నెలకొన్న విషయంపై తక్షణం స్పందించి అంగన్వాడీ పిల్లల సమస్యను పరిష్కరించిన ఆర్డీఓ చర్యను అందరూ హర్షిస్తున్నారు "ఆర్డీఓ గారు మీ స్పందనకు వందనమమ్మ" అని అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు ఆర్డీఓ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఏదిఏమైనా డివిజన్ కు ఇటువంటి అధికారి ఒకరు ఉంటే రాష్ట్రమంతా ఎటువంటి సమస్యలు రావని ఆత్మకురు ఆర్డీఓ మధులత ఆదర్శప్రాయమని మండల ప్రజానీకం ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు.


ఆగాదంలో అంగన్వాడీ కేంద్రం

మురికినీటి నిల్వతో మూత పడిన అంగన్వాడీ కేంద్రం
అవస్థలు పడుతున్న పిల్లలు.
వ్యర్థమైన నీటితో నిండిపోయిన అంగన్వాడీ కేంద్రం ముందుభాగం..
ఆశలన్నీ ఆర్డీఓ పైనే.

మర్రిపాడు(ప్రభాకర్ మేకల//ఇది నిజం బ్యూరో ఇంచార్జ్) :మురికి నీరు వీధుల్లోకి వదిలి అంగన్వాడీ కేంద్రం ముందు నిల్వవుండిపోయేలా చేసి చిన్న పిల్లలు నడవడానికి వీల్లేకుండా ఏకంగా అంగన్వాడీ కేంద్రాన్ని మూయించిన ఘటన మర్రిపాడు మండలం పెగళ్లపాడు గ్రామంలో వెలుగుచూసింది.పెగళ్లపాడు ఎస్సి కాలనిలో ఉండే అంగన్వాడీ కేంద్రం పక్కనఉండే కొన్ని గృహాల వారు గ్రామకంఠంలో కట్టుబాటు విధికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఇంటి నుండి వచ్చే వ్యర్థమైన మురికి నీటిని ఇంకుడు గుంతలు ఇంటిలో ఏర్పాటు చేసుకోకుండా వీధికి వదులుతూ విరుద్ధంగా ప్రవర్తిస్తూ అంగన్వాడీ కేంద్రం మూత పడడానికి కారణమౌతున్నారు .అధికారులు మందలించిన లెక్కచేయలేదు నోటీసులు పంపిన ఖాతరు తీసుకొని ఇప్పటి కైనా మురికినీరు వెళ్ళడానికి పక్క గృహాల వారితో ఇంకుడు గుంతలు తవ్వించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసా-రని కాలనీ వాసులు కోరుతున్నారు. గడిచిన మిచాంగ్ తుఫాను సమయంలో ప్రమాదంలో ఉన్న లోతట్టు ప్రాంతాల పేదలను ప్రాణంగా చూసిన కరుణ కిలిగిన ఆత్మకూరు డివిజనల్ అధికారి


# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే మేకపాటి

**రూ.3.50కోట్లతో సంక్షేమాభివృద్ధికి నిధులు.**
**రూ.46 లక్షలతో అభివృద్ధి పనులు**
**భిల్లుపాడు విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి.**

ఆత్మకురు(ఇదినిజం ప్రతినిధి) :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్దం చేసుకున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన మేరకు ప్రతి గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలన్నింటిని కల్పిస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.బుధవారం చేజర్ల మండలం భిల్లుపాడు గ్రామంలో విజం-యాభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలందరితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ.16లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా, ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ.3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందచేశారని వివరించారు. గ్రామంలో 8 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్క-రణలతో, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయకమిటి సభ్యుల సహకారంతో భిల్లుపాడు గ్రామంలో 97 మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కారమ-య్యాయని అన్నారు. ఇందులో సర్వీస్ ఇనాం కింద30 ఎకారాలు, సాదాబైనామా కింద 5 ఎకరాలు, అసైన్ మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు, 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కా-రమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్ డిఆర్ నిధుల ద్వారా రూ.30లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో మేం చేసిందే చెప్పామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సీసీ రోడ్లు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నామని అన్నారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిలో 18 సమస్యలు పరిష్కరించామని అన్నారు. వాలంటీర్ల సహకారంతో ప్రజలు ఎవరైనా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు.




# సి టూ తెలంగాణ రాష్ట్ర కెమెరామెన్ గా రాంబాబు నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,సి టూ తెలంగాణ ఛానెల్లో రాంబాబు తెలంగాణ రాష్ట్ర కెమెరామెన్ గా నియమితులయ్యారని సి టూ సి యీ వో భైరం రవి వర్మ తెలిపారు .అతను నిజాయితీ గా కష్టపడి, వృత్తి లో అంకిత భావం, మంచి పరిజ్ఞానం తో, అందరితో స్నేహ భావంతో కలుపుగోలుగా ఉంటూ, మంచి పేరు కలిగిన వ్యక్తిత్వం ఉండటం వలన తెలంగాణ రాష్ట్ర కెమెరా మెన్ గా తీసుకోవడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు

# జర్నలిస్ట్ కి ఆర్థిక సహాయంఅందజేసిన వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని ప్రముఖ జర్నలిస్ట్ ఎటెల్లి శ్రీనివాస్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగి నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ నవ్య హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ కి మండలంలోని ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ బుధవారం వారిని పరామర్శించి, ఆరోగ్య బాగోగులు తెలుసుకొని, రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జెల్ల శ్రీనివాస్, ఎండీ మోహిన్, గోగు మధు, బైకాని నరేష్, గోగు సతీష్, కునూరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం శివారులో బుధవారం గల కన్వెన్షన్ హాల్లో అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు. నియోజవర్గం సంబంధించిన అధికారులతో శాఖల వారీగా వివరాలు సమీక్షా సమావేశంలో ప్రస్తావనలు చేసి తగు సూచనలు చేయడం జరిగింది ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరువ కావాలనే ఉద్దేశంతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తేలకుండా ప్రజలకు ప్రజలకు మంచి పాలన అందించాలన్న ఉద్దేశంతో అధికారుల సమీక్ష లోటుపాట్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి




సంజీవ్ రెడ్డి ప్రతి శాఖకు సంబంధించిన వివరాలు బాధ్యతలను గుర్తుంచుకొని నియోజవర్గానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు జిల్లా అధికారులు మండల నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎమ్మార్వోని ఘనంగా సన్మానించిన జిల్లా మీసేవ కమిటీ సభ్యులు

ఆర్మూర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ ఎమ్మార్వోకి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్నందుకుగాను కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందజేసినందుకుగాను జిల్లా మీసేవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ క్షావిన్ రాజు సుబ్బాని ధర్మానను నాగేశ్వర్ జి వి ర్గా



మరియు మండల నాయకులు షాహిద్ శ్రావణ్ సప్న తదితరులు

# సూర్యాపేట నియోజకవర్గంలోని స్ప్రెడ్ ఇండియా సంస్థ ద్వారా ఫ్యాన్ల బహుకరణ



సూర్యాపేట నియోజకవర్గం, జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మండలం ఇమాంపేటసమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ మైనారిటీ వసతి గృహంలో స్ప్రెడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం 9 గ్రీన్ బోర్డులు ఇవ్వడానికి వెళ్ళినప్పుడు విద్యార్థులకు రూమ్ లో ఫ్యాన్లు లేవని చెప్పడంతో ఇస్తానని హామీ ఇచ్చారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి వారి ఆదేశానుసారం ఈరోజు బాలికల వసతి గృహంకు వెళ్లి 10 ఫ్యాన్లు అందజేసిన 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పిల్లల రమేష్ నాయుడు మరియు అధ్యాపకులు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు టెక్నికల్ అఫీషియల్ గా అనిల్ నియామకం

ఆర్మూర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల కేంద్రంలో గల సెయింట్ పాల్ పాఠశాలకు చెందిన పి. ఈ .టి అనిల్ కుమార్ ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 4వ తేదీ వరకు హైదరాబాద్ లో జరిగే నేషనల్ లెవెల్ జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ పోటీల కు టెక్నికల్ అఫీషియల్ గా నియమించబడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కేథరిన్ పాల్ మరియు కరస్పాండెంట్ ఎనాక్ పాల్ అనిల్ ని అభినందించడం జరిగింది.



# పత్రిక రిపోర్టర్ అనిల్ కు సపోర్టుగా నిలిచి సహకరించిన సూర్యాపేట జర్నలిస్టులు

సూర్యాపేట టౌన్ జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) :మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రమాదంలో గాయపడ్డ టీఎస్ జెఏ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట పట్టణ సహాయ కార్యదర్శి జర్నలిస్టు జర్నీ దినపత్రిక రిపోర్టర్ తప్పీ అనిల్ తరపున సూర్యాపేటలో సీనియర్ పాత్రికేయులు అదేవిధంగా ఇటీవల పత్రికా రంగంలో కి వచ్చిన మరికొందరు రిపోర్టర్లు సపోర్టుగా నిలబడి అనిల్ ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే విధంగా తోడ్పాటును అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి,బచ్చు పురుషోత్తంలతోపాటు కొండ్లె కృష్ణయ్య,ఉయ్యాల నరసయ్య, గుడెపురి ప్రభాకర్, ధూపాటి శ్యాంబాబు,దుర్గం బాలు, వెంకన్న, రామచంద్ర రాజు,జహీర్,



లతోపాటు మరి కొంతమంది రిపోర్టర్లు ఉండగా పట్టణ ప్రముఖులు

# నేటి విద్యార్థి విద్యార్థులు రేపటి పౌరులు



జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం కేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు ఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వారికి స్థానిక సర్పంచ్ ఘనస్వాగతం పలుకుతూ పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామాలో పంచాయతీ భవనం. గ్రంథాలయం .ఉన్నత పాఠశాల అదనపు గదులు. కస్తూర్బా బాలిక పాఠశాల అదనపు గదులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మరియు ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.తదుపరి గ్రామ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నేతలు ఎంపీపీ తనయుడు రమేష్ చౌవాన్ జెడ్పిటిసి రాఘవరెడ్డి. ఎంపీపీ మహిపాల్ రెడ్డి . కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ .మాజీ జెడ్పిటిసి రవి. మహేశ్వర్ సెట్.మధుసూదన్.. శివాజి పటేల్.జలీల్.తుకారాం .సాల్మన్. ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ.జయరాజ్.రాజేందర్.నగేష్. శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి.సర్పంచ్ లు ఎంపీటీసీలు .వార్డ్ సభ్యులు మండలం నేతలు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల కబ్జాలను వెలికి తీసి పేదలకు పంచాలి.

**కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్,జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : నియోజకవర్గంలో కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి పేదలకు పెంచాలని ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఈ రోజు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ శివారు సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమినీ గత ప్రభుత్వం లో ఉన్న టిఆర్ఎస్ నాయకులు మరియు వారి అనుచరులు ఆక్రమించుకొని తప్పుడు పద్ధతుల్లో 59 జీవో కింద పట్టాలు చేయించుకున్నారు. అదేవిధంగా స్మశాన వాటికల పేరుతోటి కొందరు ఆక్రమించుకున్నారు. ఇదే భూమిలో 2020 లో మా పార్టీ ఆధ్వర్యంలో సుమారు 500 మంది పేదలతో కలిసి గుడిసెలు వేసి అనేకసార్లు కలెక్టర్ ని, చివ్వేంల ఎమ్మార్వో ని, గత మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి వినతిపత్రాలు ఇచ్చాము. కానీ ఏమాత్రం పట్టించుకోకుండా నివాసం ఉంటున్న గుడిసెలను తొలగించి వారి అనుచరులకు ఆ భూమిని కట్టబెట్టారు అన్నారు. పేదలకు ఇవ్వాల్సిన భూమిని కుల సంఘాల కమ్యూనిటీ హాలుకు తీరా ఎలక్షన్ల ముందు గత మంత్రి కేటాయించాడు అన్నారు.126 సర్వే నంబర్ లో ఉన్న సుమారు 98 ఎకరాల భూమిని ఆక్రమించి పేదలకు దక్కకుండా



చేశాడనీ ఆరోపించారు. పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించి, మాపై దౌర్జన్యం చేసి బిఆర్ఎస్ గుండాలు పేదలపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తు, తప్పుడు కేసులు పెట్టి,ఇబ్బందులకు గురిచేశారన్నారు.అదే విషయంపై నేడు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి గారిని కలిసి తెలియజేశాం అన్నారు.కబ్జాలో ఉన్న భూమిని వెలికి తీసి అర్హులైన పేదలకు 126 గజాలు పంచి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఐదు లక్షల రూపాయల కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజలకు లీగల్ సెల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసిన :ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి: బోయిన్పల్లి పార్టీ క్యాంప్ ఆఫీస్ లోని దినేష్ ఆధ్వర్యంలో పలువురు లాయర్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో లాయర్లు శ్రీధర్, శ్రీనాథ్ రెడ్డి, దినేష్,సుముఖ, మాధవి, రాధ ప్రసన్న, డైస్సి,లక్ష్మి మాధవి పాల్గొన్నారు.

# ఖేడ్ లో బాలసంధానం వసతి గృహాన్ని తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం కేంద్రంలో బాలసందనం వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేసి కావలసిన అవసరాలు బిల్డింగ్ స్థితిగతులను వాడంతో అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వసతికి కావాల్సిన అవసరాల గురించి కలెక్టర్ వారికి సవివరంగా అవసరాలు కావలిసిన సదుపాయాల గురించి వివరించిన నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మండల



కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు ఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వారికి ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు మర్యాదపూర్వకంగా కలిసి ఆర్టీసీ సౌకర్యాలు గురించి విషయాలు వివరించడం జరిగింది.అఅనంతరం వివరించి వివరాలు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు ఆయన మాట్లాడుతూ డిపో మేనేజర్ మల్లేషయ్య గారికి కొన్ని కొత్త రూట్లో బస్సులు కావాలని పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ...అతి త్వరలో మినిస్టర్ తో మాట్లాడాలి జరిగే విధంగా



చూస్తాను అని సూచించారు.

# సూర్యాపేట పట్టణంలో సుధా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

సూర్యాపేట టౌన్, జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : త్యాగ రాజ ఆరానోత్సవాలు సందర్భముగా సూర్యాపేట లో సుధా బ్యాంక్ నుండి త్రివేణి గార్డెన్ వరకు త్యాగ రాజ చిత్ర పటం తో శోభ యాత్ర నిర్వహించారు. సుధా బ్యాంక్ అధ్యక్షులు మీలా మహదేవ్, అనంతల ప్రభాకర్, పెద్దిరెడ్డి గణేష్, సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనరసయ్య, కక్కిరేనీ చంద్రశేఖర్, కామ్లెకర్ శంకర్ లాల్ బోనగిరి భాస్కర్, పోనుగోటి నిర్మల, శ్యామల అశోక్, గుడిపాటి అంజయ్య గెల్లి అంజన్ ప్రసాద్ అడ్వకేట్ శశిధర్, కొత్త మల్లికార్జున్, పర్వతం శ్రీధర్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ పట్టణ



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీలా సత్యనారాయణ లాగా ఎవరు జీవించగలరు

సూర్యాపేట పేరును ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు

సూర్యాపేట టౌన్,జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : అలుపెరుగని శ్రమ, అవిరళ కృషితో సాధారణ స్థాయి నుండి అగ్ర శిఖరాలకు చేరుకున్న శ్రమజీవి, శ్రమైక జీవి, నిత్య పారిశ్రామికుడు స్వర్గీయ మీలా సత్యనారాయణ అని పలువురు జర్నలిస్టులు కొనియాడారు. సూర్యాపేట జర్నలిస్టులు బుధవారం సాయంత్రం స్వర్గీయ మీలా సత్యనారాయణ 93వ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అసాధారణ వ్యక్తి, ఆదర్శ జీవి అయిన మీలా సత్యనారాయణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన మనకు అందించిన మార్గదర్శకత్వంలో జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలని సూచించారు. సుధాకర్ పివిసి అంటే నేడు ప్రపంచవ్యాప్తంగా తెలియని ప్రాంతం లేదని, సూర్యాపేట పేరును దిగంతాలకు పరిచయం చేసిన వ్యక్తి అని ప్రశంసించారు. మీలా సత్యనారాయణ అంటే మానవత్వం పరిమళించే ఒక మంచి మనిషి అని, పరిపూర్ణ వ్యక్తి అని, రాగద్వేషాలకు అతీతంగా జీవించిన మహా రుషి అని, గుప్త దాన కర్ణుడు అని వివరించారు. ఎందరికో ఉపాధి అందించి, మరెందరికో ఆపద్బాంధవుడుగా నిలిచి ప్రతి కుటుంబాల్లో నేడు మీలా



ఇప్పటికీ జీవించి ఉన్నారని వారు వివరించారు. ఈ జయంతి వేడుకలలో జర్నలిస్టులు డాక్టర్ బంటు కృష్ణ, పాల్వాయి జానయ్య, కందుకూరి యాదగిరి, బచ్చు పురుషోత్తం, మల్లేష్, మదూరి బ్రహ్మాచారి, మల్లికార్జున్, బుక్క ఉపేందర్, గుండెపురి ప్రభు కుమార్, దుర్గం బాలు, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మదగిన కంపెనీ హాసిని ఎస్టేట్స్ హీరో : సుమన్

ఎల్బీనగర్ జనవరి 31 సుదినం: న్యూస్ :నమ్మకానికి నాణ్యతకు ప్రత్యేక గా నిలిచిన హాసిని ఎస్టేట్స్ లో కస్టమర్లు పెట్టుబడులు పెడితే తక్కువ రోజులలో ఎక్కువ లాభాలు సాధించవచ్చునని సినీ హీరో సుమన్ అన్నారు. బుధవారం ఎల్బీనగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించుకున్న హాసిని ఎస్టేట్స్ సొంత భవనాన్ని ఆయన ప్రారంభించారు. బ్రోచర్, క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. అనంతరం మార్కెటింగ్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మార్కెటింగ్ రంగంలో హాసిని ఎస్టేట్ తనదైన శైలిలో ముందుకు వెళుతూ కస్టమర్లకు ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తుందని తెలిపారు. విజయవాడ జాతీయ రహదారి పైన నార్కట్పల్లి వివేరా హొటల్ వెనకాల, అదే మార్గంలో కామినేని హాస్పిటల్ దాటిన తర్వాత రెండు కిలోమీటర్ల దూరంలో పామ్లాన్ ఏర్పాటుచేసి అన్ని రకాల డెవలప్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నెల్లూరులో సైతం వెంచర్లు చేస్తూ కస్టమర్లకు అందుబాటు ధరలో ప్లాట్లను ఉ




ంచి విక్రయిస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే కస్టమర్లు హాసిని ఎస్టేట్ ను నమ్ముకుని పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండి రవి కుంచారపు, అడ్మిన్ అరుణ్, మార్కెటింగ్ హెడ్ సర్దార్ నాయక్, పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ సర్పంచ్ వీడ్కోలు సమావేశం సన్మానం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సర్పంచ్ అంతటి పద్మ ను గ్రామ ప్రజలు సన్మానించారు గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ సేవలు అందించిన పద్మ తమ గ్రామ ప్రజలను ఎప్పటికీ మర్చిపోలేని ఈ ఐదు సంవత్సరాలలో ఎన్నో పనులు గ్రామానికి చేశానని సర్పంచ్ గా కాకుండా తనను ఎప్పటికైనా సంప్రదించవచ్చని అన్నారు ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రజలు తనకు అందరూ అండగా ఉన్నందుకు సంతోషమని అన్నారు.సర్పంచ్ గా ప్రతి పౌరునికి గ్రామంలో అన్ని రకాల సహాయాలు చేశానని కొన్ని పనులు మిగిలి ఉన్నాయని అన్నారు. సర్పంచ్అంతటి పద్మ భర్త రమేష్ మాట్లాడుతూ గ్రామానికి మంచి పనులు చేశామని ఏ పని ఉన్న అందుబాటులో ఉంటామని అన్నారు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మ సత్య యాదవ్. ఉప సర్పంచ్ జెల్లా శ్రీనివాస్ వార్డు మెంబర్లు భోగ నరసింహా .గోగు వెంకటరమణ. గోగు కలమ్మ గుంజే గణేష్ కునూరు విజయ. మేడి వినోద చెరుకు పావని గుర్రం నీరజ రాపోలు లక్ష్మీనారాయణ కో



ఆప్షన్ సభ్యులు కదారి మల్లేశం గోగు యాదయ్య గ్రామ పెద్దలు బద్దుల రమేష్ యాదవ్ అంతటి మల్లేశం గౌడ్ కోడి పాండు నాద్ కునూరు శ్రీనివాస్ గౌడ్ మేడి రామలింగం పబ్బు ధనుంజయ మద్యపూరి పద్మయ్య బొడ్డుపల్లి రాజు నేరటి సురేష్ పంజాల నరేష్ గౌడ్ చలమల్ల నరసింహారెడ్డి మేడి కృష్ణ గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అల్వాల్ లో దొంగతనాలకు పలు పడుతున్న వ్యక్తులని పట్టుకున్న క్రైమ్ సిబ్బందికి సన్మానం

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచశీల కాలనీలో దొంగతనం జరిగింది. అల్వాల్ పోలీస్ స్టేషన్,ఎస్ ఓ టి ,సి సి ఎస్ వారి సహకారంతో క్రైమ్ విభాగం డిఐ ప్రమోద్ కుమార్ నేతృత్వంలో విద్యాకర్ రాజశేఖర్ గౌస్ బాషా మోహన్ రమాకాంత్ చాకచక్యంతో దొంగలను బంధించి వారి నుండి దాదాపు 12 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం పరుచుకున్నారు. వారిని రిమాండ్ కి పంపారు. ప్రమోద్ కుమార్ నేతృత్వంలోని క్రైమ్ సిబ్బంది నీ ,పంచ పంచశీల కాలనీ వాసులు,సకాలంలో ఈ ఘనత సాధించినందుకు వారు సీఐ రాహుల్ దేవ్ ను,డిఐ ప్రమోద్ కుమార్ ను సిబ్బందిని ఘనంగా శాలువలతో



సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎం రవి,భరత్ రెడ్డి, బసవరాజు,రాజేష్,వివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఆర్టీసీలో పదవీ విరమణ పొందిన వారికి సన్మానం చేసిన ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య



**ఖేడ్ ఆర్టీసీ ఉద్యోగులు వారి బృందం**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో బుధవారం ఖేడ్ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగస్తులు పదవీ విరమణ సందర్భంగా ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మరియు ఆర్టీసీ డిపో మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు ఆర్టీసీ సిబ్బంది ఆర్టీసీ బృందం సమక్షంలో పదవీ విరమణ వీడ్కోలు నిర్వహించారు. అనంతరం పదవీ విరమణ పొందిన మెకానిక్ మునీర్, ఆర్టీసీ డ్రైవర్ బై.విట్టల్ వారికి ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య బహుమతి అందజేస్తు శాలువాతో సన్మానించారు. సన్మానించి బహుమతి అందజేయడం జరిగినది. అనంతరం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా చేసిన సేవలు డిపో ఉద్యోగులు కొనియాడారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ దశరథరావు సిఐ నరసింహులు. సూపర్వైజర్లు అజీమ్ ఆఫీస్ సూపరిండెంట్ ప్రవీణ్. హన్మయ్య.నెహ్రూ. స్టోర్ సూపర్ వేజర్ శ్రీను వాస్.కిషన్ ప్రసాద్. కోచ్ బిల్డర్ వీరయ్య. ఆర్టీసీ ఉద్యోగస్తులు వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ రద్దు

సూర్యాపేట టౌన్,జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : పట్టణ ఆర్యవైశ్య సంఘ పదవీకాలం అయిపోయినందున కమిటీ ని రద్దు చేసినట్లు కోశాధికారి దేవరశెట్టి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు కు సంఘ రద్దు పత్రాన్ని అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు సహాయ సహకారాలు అందించిన జిల్లా, పట్టణ ఆర్యవైశ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో తిరిగి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆయన జిల్లా నాయకులను కోరారు.



# ఘనంగా ముగిసిన మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండల కేంద్రంలోని అలీ సహాబ్ గుట్టపైన ఉన్న మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు గ్రామ పెద్దలతో దర్గా పూజారి మొహమ్మద్ జానీ పాషా ఇంటి నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి గంధం సమర్పించారు. రెండవ రోజు ఉర్సు ఉత్సవం, మూడవరోజు దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గత కొన్ని దశాబ్దాల కాలంగా మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు మూతావాలి మీర్జా మన్సూర్ బేగ్ ఘనంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ప్రజా ప్రతినిధులు, రామన్నపేట పట్టణ, మండల పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గుట్ట పై వరకు సిసి రోడ్డు నిర్మించారు. గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు

# ఫిబ్రవరి 2న సాగర్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి.

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి**

సూర్యాపేట టౌన్,జనవరి 31 (వాస్తవ తెలంగాణ న్యూస్) : నాగార్జునసాగర్ ఎడమ కాలువ కు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరుతూ ఫిబ్రవరి 2న సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ, మండల కార్యదర్శిల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ పరిధిలో బోరు బావుల కింద సాగుచేసిన వరిచేలు చేతికొచ్చే దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ప్రాజెక్టులో నీటి లభ్యతను బట్టి ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి పంటలను కాపాడాలని కోరారు. భవిష్యత్ అవసరాల రీత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ముందుగా ఎడమ కాలువ పరిధిలో చెరువులను నింపి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు. సిపిఎం పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 2వ తేదీన సాగర్ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. రైతాంగానికి




రావలసిన రైతుబంధు డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలనికోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనేవిడుదల చేయాలని కోరారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని కోరారు. గత ప్రభుత్వం సిపిఎం కార్యకర్తల పైన, ప్రజా సంఘాల నాయకుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు,బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించాలి

**నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ లేదు.సిపియం**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడంలేదని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు.సిపియం ఆద్వర్యంలో రోడ్డు నిర్మాణం డివైడర్ ను పరిశీలన చేసి మాట్లాడుతూ డివైడర్ వర్క్ లో నాణ్యతా ప్రమానాలు పాటించకుండా నాస్తిరకంగా కడుతున్నారన్నారు. ఆర్%ు%బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా తక్కువ పరిమాణంలో సిమేంటు వాడటం మూలంగా పెలుసుబారి పోతుందన్నారు. బయటికి పూత లాగా సిమెంటు పూసి కనబడకుండా చేస్తున్నారన్నారు. ఆర్ ఆండ్ బి అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై పనులు నాస్థిరకంగా ఉన్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన చోట డైవర్షన్ ఇవ్వకుండా ఇష్టారితిగా ఇస్తున్నారని దీని మూలంగా భవిష్యత్తులో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డైవర్షన్ ఇస్తే పాఠశాలల బస్సులకు,కొమ్మాయిగూడం దారి వైపు వెల్లే వాహనాలకు ఉపయోగపడుతుందన్నారు. వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నాస్థిరకమైన పనులమీద చర్య తీసుకోవాలని



లేని పక్షంలో సిపియం ఆద్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహచారి,గాదె నరేందర్ నాయకులు గొరిగె సోములు,నీల అయిలయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పాషం రాంరెడ్డి,మునికుంట్ల లెనిన్,పిట్టల శ్రీనివాస్,ఎర్ర రవిందర్,నాగయ్య,రాసాల రమేష్ ,శానగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లిక్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల మరియు పేపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిటి వర్క్ షాపు ప్రారంభం

ఆర్మూర్ జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్ :స్థానిక క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల మరియు పేపాల్ ఫౌండేషన్ కలిసి సంయుక్తంగా ఐసిటి వర్క్ షాపును ప్రారంభించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ఫిబ్రవరి 24వరకు జరగనుంది. ఈ కార్యక్రమానికి ఐసిటి అకాడమీ కి చెందిన తెలంగాణ హెడ్ గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రధాన ఉపన్యాసం చేశారు. ఆయన ప్రసంగిస్తూ ఐసిటి పరిజ్ఞానంతో సేల్స్ ఫోర్స్ సంబంధించిన ఉద్యోగాలు ఎలా పొందవచ్చో విద్యార్థులకు సోదాహరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ టెక్నాలజీస్ , టూల్స్ పై శిక్షణ ఇవ్వనున్నారు. క్షత్రియ విద్యాసంస్థల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యార్థులు ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీల పట్ల లోతైన అవగాహనను పొందేందుకు, ఐసిటి టెక్నాలజీ వంటి అంశాల పైన వర్క్ షాప్స్ ఉపయోగ పడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు క్షత్రియ కాలేజీ లో అనుక్షణం నిర్వహిస్తున్నామని, మార్కెట్లో క్షత్రియ విద్యాసంస్థల విద్యార్థులు సాంకేతికంగా వస్తున్న మార్పుల్ని ముందుగానే అంచనా వేయడంలో ముందుంటారని అన్నారు. ప్రిన్సిపాల్ రామ్ కింకర్ పాండే మాట్లాడుతూ ఐ సి టి లో అనేక ఉద్యోగాలు ఏర్పడుతున్నాయని కాబట్టి విద్యార్థులు ఈ టెక్నాలజీని నేర్చుకోవాలని




మరింత పరిజ్ఞానం నుండి పొందాలని తద్వారా ఉద్యోగం పొందడం చాలా సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐసీటీ అకాడమీ నుండి ధీరజ్, సతీష్ కుమార్ లు, మరియు గౌస్ పాష శిక్షకులుగా వ్యవహరించనున్నారు.

ఈ ప్రారంభ కార్యక్రమంలో టిపిఓ సునీల్ గటాడి, వివిధ విభాగాల అధిపతులు కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్న గుడిమల రాజుని అల్జాపూర్ దేవేందర్ మరియు

# వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేదీ ఉచిత మెగా వైద్య శిబిరం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపు గోడ ప్రతులను వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మరియు రమేష్ హాస్పిటల్ సిబ్బంది ఆవిష్కరించారు.డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్, బాపట్ల వారి ఆధ్వర్యంలో , రమేష్ హాస్పిటల్ గుంటూరు వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరము ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాపట్లలోని టిడిపి ఆఫీస్ ప్రక్కన గల టౌన్ హాల్ నందు జరుగును.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎల్.రామారావు నరములు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్ ,స్త్రీల మరియు ప్రసూతి(గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ , ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్ రావు ,బిపి, షుగర్ మరియు జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ సుభ ,గ్యాస్ మరియు లివర్ సమస్యల వైద్యనిపుణులు డాక్టర్ లోకేష్ ,వైరస్ వ్యాధులకు సంబందించిన వైద్యనిపుణులు డాక్టర్ నీరేన్ ,పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించెదరని తెలిపారు.ఈ శిబిరం నందు షుగర్ , బిపి పరీక్షలతోపాటు గుండె మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన ఈసీజీ, పి ఎఫ్ టి మొదలగు పరీక్షలు ఉచితంగా చేయబడును కావున ప్రజలందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ సదవకాశాన్ని



వినియోగించుకో వలసిందిగా కోరారు.వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేశాము వేగేశన ఫౌండేషన్ మరియు రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరుగుతున్న ఈ ఉచిత మెడికల్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు అవసరమైన వారికీ ఉచితంగా టెస్ట్ లు చేసి వారికీ ఉచితంగా మందులు అందజేసా-మన్నారు ఈ వైద్య శిబిరం నందు 7గురు ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నారు బాపట్ల నియోజకవర్గము లోని ప్రజలు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్ ,రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంట పొలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ గురించి అవగాహన కల్పిస్తున్న టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్.

ఆలూరు జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ గత రెండు రోజులుగా పంట పొలాలలో పని చేస్తున్న వ్యవసాయ కూలీల దగ్గరకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పిస్తూ వారితో కలసి మిర్చి పొలంలోభోజనం చేశారు. ఈ సందర్భంగా మిరపకాయలు కోస్తున్న వ్యవసాయ కూలీలతో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వివిధ పార్టీలకు ఓట్లు వేసి గెలిపించారు అయితే ఏ ఒక్కరూ మన పేద బతుకులను బాగు చేయలేదు, గ్రామాలు పట్టణాలు అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి, కావున మన అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఒక్కసారి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించి మన గ్రామాల అభివృద్ధి మనమే చేసుకుందామని ఆయన అన్నారు. ప్రా- జెక్టులు పూర్తి చేసుకోవాలన్న విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా రైతాంగ మూడు పంటలు పండించుకోవాలనుకున్న గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా మన గ్రామాలలోనే మనం జీవించే విధంగా వలసలను ఆపి ప్రతి ఒక్కరికి ఉన్న ఊర్లోనే ఉపాధి పని కల్పించే విధంగా ఉండాలంటే మన తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు. కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయకేతనం ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పంట పొలాల వెంబడి తిరుగుతూ వారు తినే



భోజనాన్ని అతను భుజిస్తూ వ్యవసాయ కూలీలతో కలిసి సంతోషంగా పార్టీ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సహచరులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ సమన్వయకర్త విరుపాక్షి గెలుపే ధ్యేయంగా ఆలూరు మండల వైసీపీ కార్యకర్తల సమావేశం.

ఆలూరు జనవరి 31 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు మొలగవల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త విరుపాక్షి ఆదేశాల వరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొలగవల్లి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్న ఈరన్న, మాదన్న, మరకట్టుయల్లప్ప, సొసైటీ డైరెక్టర్ అరికెర వెంకటేశ్వర్లు, అరికెర వీరేష్, గోవిందరాజులు, తదితరులు నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షిని నియమించారు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆయనే మన వైఎస్ఆర్సిపి అభ్యర్థి అని ఆయనను నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క వైసీపీ నాయకుడు కార్యకర్త అభిమాని ఒక సైనికుడిలా పనిచేసి లక్ష ఓట్ల మెజారిటీతో ఆయనను గెలిపించి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మొట్టమొదటి కానుకగా ఆలూరు నియోజకవర్గం నుండి అంద చేద్దామని వారన్నారు. అదేవిధంగా మరికొంతమంది మాట్లాడుతూ కష్టపడేది ఒకరు పదవులు అనుభవించేది వేరే ఒకరు అని భేదాభిప్రాయాలు పెట్టుకోవద్దండి పనిచేసిన ప్రతి కార్యకర్త గుర్తింపు పొంది ఏదో ఒక విధంగా మంచి జరుగుతుందని కావున ఎవరు అపోహ పడవద్దు ముందు మన అభ్యర్థిని గెలిపించుకుందాం. అనంతరం మన సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. మరికొందరు



మాట్లాడుతూ గతంలో పదవులు అనుభవించిన వారే ప్రస్తుతం కూడా ముందు వరుసలో ఉన్నారు మరి ఇంతకుముందు పనిచేసే ఎటువంటి లబ్ధి పొందని వారు ఏమైపోవాలి అని నాయకులను ప్రశ్నించారు. అందుకు నాయకులు సమాధానం ఇస్తూ ఈసారి అలాంటివేమీ జరగవు ప్రత్యేక న్యాయం జరిగే విధంగా మేము మన నాయకుడు విరుపాక్షి తో మాట్లాడి అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేసా- మని వారు హామీ ఇచ్చారు. కావున మన సమన్వయకర్త మన గ్రామాలలో పర్యటనకు వచ్చినప్పుడు ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి అభిమాని కార్యకర్త నాయకుడు ఉత్సాహంగా ఆయన వెంట తిరిగి ఆయన విజయానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్



గూడూరు వాస్తవ తెలంగాణ :ఎన్నికల విధుల్లో భాగంగా జరిగిన బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ గా లక్ష్మీ షా ను ప్రభుత్వం నియమించింది. బుధవారం నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ని తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మి షా గూడూర్ ఆర్డీవో కిరణ్ కుమార్ కు ఒక ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు అన్నల కోసం ఒక రోజు..

గుదే రాజారావు కన్వీనర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :ఏడాదిన్నరగా టిఏ, సరెండర్ లీవుల సొమ్ము పెండింగ్.ఒక్కో పోలీస్ ఉద్యోగికి తక్కువగా లెక్కించినా రూ. లక్షన్నర బకాయి జిపిఎఫ్, భద్రతా రుణాల మంజూరులోనూ నిరాశే

వీక్లీఆఫ్ను కాగితాలకే పరిమితం చేసిన సర్కార్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోలీసులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుభూతి లేకుండాపోయిందనే చర్చ నడుస్తోంది. కాగితాల్లోనే వీక్లీ ఆఫ్

తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు వీక్లీ ఆఫ్ (వారాంతపు సెలవు) అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడ్డాక వీక్లీ ఆఫ్ అమలుపై ఆదేశాలు సైతం ఇచ్చి ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధి అంటూ గొప్పలు చెప్పింది. అయితే వీక్లీఆఫ్ అనేది మూన్నాళ్ల ముచ్చటగా మారిపోయింది. రెండు, మూడునెలలు కూడా కొనసాగని పరిస్థితి వీక్లీఆఫ్ అనేది కాగితాలకే పరిమితం కావడంతో పోలీసులకు సెలవు అనేది లేకుండా పోయింది. ఉద్యోగులకు సంబంధించిన పిల్లల వివాహాలు, ఇతర ఆపదల సమయంలో అండగా నిలిచే (%ఱాఖీ%) జి పి ఎఫ్ సంబంధించిన సొమ్ము సైతం దరఖాస్తులు చేసుకున్నా అందని పరిస్థితి. ఇంటి నిర్మాణం వంటి వాటి కోసం ఇచ్చే భద్రతా రుణాల మంజూరులో తీవ్ర నిరాశ పోలీసులకు మిగిలింది. ఇలా అనేక సమస్యలతో పోలీసులు సతమతమవుతున్నారు.. దీంతో ప్రభుత్వం పై పోలీస్ కుటుంబాలు తీవ్ర ఆగ్రహంగా ఉన్న పరిస్థితి కన్పిస్తోంది. తమకు సమ్మె చేసే హక్కు లేదని, ఉంటే తాము కూడా రోడ్డెక్కి ఆందోళన చేసేవాళ్లమని పలువురు వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం. పోలీసుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు జనాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలీక పోలీస్ సిబ్బంది మౌనంగా రోదిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్కు ముందైనా తమకు ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. గతంలో ఏ ప్రభుత్వమూ తమను ఇంతగా మోసం చేయలేదంటూ పోలీస్ సిబ్బంది నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల టీఎ, సరెండర్ లీవుల సొమ్ము వంటివి సైతం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిపి.ఎఫ్, భద్రతా రుణాల మంజూరులోనూ తీవ్ర నిరాశే పోలీసులకు మిగిలింది. వీక్లీఆఫ్ సైతం కాగితాలకే పరిమితమవ్వడంతో తమకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ పోలీసుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఏ పోలీస్ సిబ్బందిని కదిపినా ఇదే చర్చ సాగుతోంది. సర్కార్ వారికి ఇవ్వాల్సిన ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం తమను తీవ్రంగా వంచించిందనే భావన పోలీసులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. ఏ పోలీస్ ను కలిసినా తమ బాధను చెప్పుకునే పరిస్థితి ఉంది. తమకు రావాల్సిన టిఎ, సరెండర్ లీవ్స్ సొమ్ము ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పోలీసులు సిఎం, విఐపి బందోబస్తులతోపాటు, వేరే ప్రాంతాల్లో విధులు నిర్వర్తించినందుకుగాను టిఎ (రవాణా ఖర్చు) నెలకు రూ.2,100 ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సొమ్ము ఏమాత్రం సరిపోదు. రాజధాని ప్రాంతంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి రోజుకు భోజనంతోపాటు, ఇతర ఖర్చుల రూపంలో తడిసిమోపెడవుతున్నా సర్దుకుపోతున్న పరిస్థితి ఉంది. పోలీసులకు ఇవ్వాల్సిన టిఎ బిల్లుల చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతుందని చెబుతున్నారు. దాదాపు ఏడాదిన్నరగా పోలీస్ సిబ్బందికి ఇవ్వాల్సిన టిఎ బిల్లుల సొమ్ము పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులకు 24 గంటల విధి నిర్వహణ ఉంటుంది. అందుకుగాను సరెండర్ లీవ్స్ కింద ఏడాదికి ఉద్యోగి అనుభవాన్ని బట్టి రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పైగా ఇవ్వాల్సి ఉంది. ఈ సొమ్ము ఏడాదికి మూడు విడతలుగా జనవరి, జులై, నవంబర్లో చెల్లిస్తారు. ఈ సొమ్ముతోనే పోలీస్ సిబ్బంది తమ పిల్లల స్కూల్ ఫీజులు విడతలవారీగా చెల్లిస్తూ ఉంటారు. సరెండర్ లీవ్కు సంబంధించిన బకాయిలు 2022లో ఒక విడత రావాల్సి ఉండగా, 2023కు సంబంధించి మూడు విడతల్లో ఒక్కటి కూడా ఇవ్వలేదు. మొత్తం నాలుగు విడతలకు సంబంధించిన సరెండర్ లీవ్స్ సొమ్ము బకాయిలు పోలీస్ సిబ్బందికి ఇవ్వాల్సి ఉందని చెబుతున్నారు. ఒక్కో ఉద్యోగికి తక్కువగా లెక్కించినా రూ. లక్ష నుంచి రూ. లక్షన్నర వరకూ టిఎ, సరెండర్ లీవ్స్, ఇతర బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారు. కానిస్టేబుల్ ఉద్యోగం చేసేవారికి ఇది చాలా పెద్దమొత్తంగా చెప్పొచ్చు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజల సేవ చేస్తున్న పోలీసు అన్నలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని శాఖలలో ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చి వారి నిరసనలు తెలియజేస్తున్నారు. కానీ ఈ పోలీస్ శాఖ వారికి ఆ వేసులుబాటు లేనందువల్ల ప్రభుత్వం పోలీసులు పై చులకన భావం ఉన్నది. ఈ విషయమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు.పోలీస్ అన్నల కోసం ఒక రోజు దీక్ష చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము.



# గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రముఖ నేత్ర వైద్యులు మహ్మద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ హాజరై ఫోటోగ్రాఫర్ల కొరకు కంటి పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు ఇటి కార్యక్రమంలో గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ 200 మంది సభ్యులందరూ కంటి పరీక్షలను చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి డివిఆర్ తులసి , గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్,ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్ ,కోశాధికారి బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు దుస్స మహేష్, రామగిరి శ్రీనివాస్ ,గౌడ రాము, ఏంబరి గంగాధర్, గూడెల్లి శ్రీనివాస్, విక్రం ,రాకేష్ ,రఘు ,గాండ్ల శ్రీనివాస్, కట్ట నవీన్ ,ఎండి షర్ఫుద్దిన్ , కోడి రామకృష్ణ ,రెడ్డి రోజా రాణి ,శ్యాం ప్రసాద్ , నరసింహ చారి, చిప్ప కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మీకు ఏ కష్టం వచ్చినా ఏ బాధ కలిగిన త్వరగా మీ దగ్గరికి వస్తా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**రెండు లక్షల సభ్యత్వం భీమా చెక్కును అందజేసిన బండి రమేష్**

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ శ్యామ్ లాల్ భవనం ప్రాంతం లోని తాతాచారి కాలనీ వాస్తవ్యులు ఏ యాదయ్య యాదవ్ గత కొద్ది రోజుల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించరు . వారు గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ పొందడం వలన వారికి కాంగ్రెస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయల బీమా పథకం చెక్కును బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సతీమణి విమల కి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షురాలు పుష్ప రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు హెూసి తోచర్, బేగంపేట్ రమేష్, జైపాల్, నర్సింగ్ రావు, దయానంద్, భరత్ కుమార్, సురేష్, రమాదేవి పాలుగోన్నారు.

# గోదావరి నది తీరాన సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలి**



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సమ్మక్క సారమ్మ జాతర సమయం సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం గోదావరి వద్ద సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క సా- రమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పూర్తిగా చెత్తచెదారంతో ఉన్న ఈ ప్రాంతాన్ని క్లిన్ చేయాలని అన్నారు. లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ని సింగరేణి జిఎం ని, సీ అండ్ ఎండీ కోరారు.. అంతకు ముందు బ్లడ్ డాక్టర్ తో పాటు జెసిబి నడిపి మట్టి కుప్పలను లెవెల్ చేయడం జరిగింది.

# వైయస్ జగన్మోహన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అందరికీ నమస్కారం (1) రాష్ట్ర ప్రజలారా గత నాలుగున్నర సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వం సైకో జగన్మోహన్ రెడ్డి 2019లో పాదయాత్రలో మాయమాటలు చెప్పి 151-ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రమాణస్వీకారం రోజున ఇండియాలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి కాదా (2) 2019లో టిడిపి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు గారు మన రాష్ట్రంవిడిపోయినాక రాజధాని లేదు మనకంటూ మన రాష్ట్రం రాజధాని కావాలి అని బాబు ఒక మంచి ఆలోచనతో రైతులతో మాట్లాడి వారి సమస్యలు సమృద్ధిగా అమలు చేస్తాను అని 33 వేల ఎకరాల భూమిని సాధించి గొప్ప విజినైన నాయకుడు మన నారా చంద్రబాబునాయుడు గారు ఆ రోజున అసెంబ్లీలో 30 వేల ఎకరాల భూమి కావాలి నేను ఇక్కడే ఉన్నాను చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఉంటాడు నేను పూర్తిగా మద్దతు తీసున్నాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి కాదా (3) అధికార అహంకారంతో మన చంద్రబాబు నాయుడు కట్టిన ప్రజా వేదికను 9 కోట్లు రూపాయలతో కట్టిన వేదికని ఒక్క వారం రోజుల్లో ఒక దుర్మార్గమైన బుద్ధితో అది కూల్చివేసి విషయం అందరికి తెలిసిన విషయం (4) ప్రజావేది ఖర్చుపెట్టినది ప్రజల సొమ్ము తో వేదికనే కూల్చివేసిన కాడ నుండి అనేక రకాలుగా రాష్ట్ర%శీ%లో ఉన్న టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు మీద అనేక రకాలుగా దొంగ కేసులు బనాయించి కక్ష కట్టినది జగన్మోహన్ రెడ్డి కాద(5) 2019లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో రాష్ట్రంలో



ఉన్న ధరల మీద ఒక దుర్మార్గమైన మనసుతో బాదుడే బాదుడు అని ఇప్పుడు కరెంటు చార్జీలు 8 సార్లు పెంచావ్ ఆర్టీసీ చార్జింగ్ పెంచావ్ పెట్రోల్ ధర పెంచావు గ్యాస్ ధర పెంచావ్ కిరానే సరుకులు పెంచావు ఇసుక ధర పెంచావు భువన కార్మికులు మీద పొట్ట కొట్టి సామాన్య ప్రజల మీద శ్రమదోసుకుంటున్నది జగన్మోహన్ రెడ్డి కాదా (6) రాష్ట్ర ప్రజలారా ఆలోచించండి సమయం దగ్గరకు వచ్చింది రాష్ట్రం అభివృద్ధి మన బిడ్డల భవిష్యత్తు యువతకు ఉపాధి కల్పించాలంటే రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రావాలి మన నారా చంద్రబాబు ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం వచ్చింది మూడు నెలల్లో ఎన్నికల్లో యుద్ధంలో అందరూ సైనికుల పోరాడి రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడానికి అందరూ కృషి చేస్తారని ఆశిస్తున్న తాడిపర్తి మల్లికార్జునరావు రాష్ట్ర టిడిపి బీసీ పద్మశాలి స్టేట్ డైరెక్టర్ 888 5846 80 రేపల్లె నియోజకవర్గం

# కోదండరాం కీ ఎమ్మెల్సీ పదవి రాకుండా బిఆర్ఎస్ అడ్డుకోవడం సరికాదు

వాస్తవ తెలంగాణ న్యూస్ అల్వాల్ (జిహెచ్ఎంసి): తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు కోదండరాం గారి ఎమ్మెల్సీ పదవిని ప్రమాణ స్వీకారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్,కేటీఆర్ బిఆర్ఎస్ నాయకులు న్యాయస్థానానికి వెళ్లి అడ్డు కోవడం అంటే మంచిది కాదంటూ హెచ్చరిస్తూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కనుమరుగు చేస్తాము అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్,మల్కాజ్గిరి నియోజకవర్గం జన సమితి నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్, సురేష్,రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028